18వ వసంతంలోకి ... సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 18 అక్టోబర్ 2024 పేజీలు : 11


# వాటర్ వర్క్స్ అధికారులకు సన్మానం..



మణికొండ, మేజర్ న్యూస్(అక్టొబర్ 17)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గత కొద్ది రోజులగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్న నేపద్యంలో డాలర్‌హిల్స్, ఖిజ్రా కాలనీ దగ్గర నిర్మించిన నీటిని పంప్ చేసే బూస్టర్ వినియోగంలో లేదని వాటర్ వర్క్స్ మేనేజర్‌ని వినతి ఇవ్వడంతో గురువారం బూస్టర్‌కి సంబంధించిన పనులను మొదలు పెట్టడంతో 18వ డివిజన్ జనరల్ మేనేజర్ , డిప్యూటి మేనేజర్‌లను అభినందించి, శాల్వా కప్పి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కుంబగళ్ల ధనరాజ్, సినియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాద్‌రెడ్డి, యాళల కిరణ్, కందాడ ప్రవీణ్, ఎర్రోళ్ల రమేష్, ఎం. కృపాకర్, సయ్యద్ ఆరిఫ్, సయ్యద్ అష్ఫక్ అలి, సయ్యద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా...

- జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రాజేష్ రెడ్డి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న రాజేష్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17)ః కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రంథాలయాలకు పూర్వ వైభవం వస్తుందని, విద్యార్థులకు కావాల్సిన ప్రతి పుస్తకాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ నూతన చైర్మన్ గా రాజేష్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం ఉండగా, దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. మొదటగా జిల్లా నూతన గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గా రాజేష్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... గ్రంథాలయాల అభివృద్ధికి నూతన చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజేష్ రెడ్డి కృషి చేయాలని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధి జరిగితేనే విద్యార్థులు బాగా చదువుకొని ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా భాద్యతగా విధులు నిర్వహిస్తామని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రతి పుస్తకాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నిరుద్యోగులు లైబ్రరీని ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన ప్రతి ఒక్కరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ తదితరులు ఉన్నారు.

# కొత్తూరులో కొత్త పంచాయితీ...!

- పదిశాతం భూమితో పాటు పక్కనోడి పొలాన్ని కాజేశారు
- ఆ భూమి తమదేనంటున్న దళిత రైతులు
- రియల్టర్, నాయకుడు కలిసి దౌర్జన్యం చేశారంటున్న బాధితులు
- సివిల్ తగాదాలో పోలీసుల ఇన్వాల్‌మెంట్‌పై బాధితుల గగ్గోలు



అక్రమంగా చైర్‌పర్సన్ భర్త రిజిస్ట్రరు చేసుకున్న స్థలం ఇదే అంటున్న బాధితులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 17): మున్సిపాలిటీకి రావలిసిన కోట్ల రూపాయల భూమిని కాపాడాల్సింది పోయి తెలివిగా కాజేసిన వ్యవహారంలో కొత్త కోణాలు బయటకు వస్తున్నాయి. రియల్టర్, ఆ నాయకుడు ఇద్దరు కలిసి ఆడిన బాగోతంలో ప్రభుత్వానికి రావలసిన పదిశాతం భూమితో పాటు పక్కనోడి పొలాన్ని కాజేశారు. దళిత రైతుల పట్ల దౌర్జన్యం చేసి నిలువునా ముంచడమేగాక వారిని భయభ్రాంతులకు గురిచేశారని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో దళిత రైతుల పట్ల తమ పలుకుబడి ఉపయోగించి పోలీస్ స్టేషన్‌లకు పిలిపించి పలుమార్లు బెదిరించినట్లు వాపోతున్నారు. మిగతా 2లో

# ఘోర రోడ్డు ప్రమాదం- ముగ్గురు మృతి

- వరుస ప్రమాదాలకు నిలయంగా మారిన పూడురు గేటు
- మరణంలోనూ వీడని స్నేహం
- ఘటన సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



రోడ్డుపై పడిఉన్న మృతదేహాలు



సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలిస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి




బైక్‌ను ఢీకొన్న బస్సు

పూడురు మేజర్ న్యూస్(అక్టోబర్ 17): వికారాబాద్ జిల్లా పూడూరు గేటు సమీపంలో ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొన దంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెం దారు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి లోని మేడికొండ గ్రామా నికి చెందిన చిలకమర్రి నవీన్ కుమార్ (21) ప్రైవేట్ జాబ్ బుడ్డన్నలో హర్షవర్ధన్ అనంతగిరిపల్లి రెసిడెన్షియల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నాడు మిట్ట కంకంటి ప్రవీణ్(20)గొంగుపల్లి ఇతనికి భార్య కుమారుడు ఉన్నారు. మిగతా 6లో

# ఆ క్రీడా ప్రాంగణానికి దారి ఎక్కడా...?

- క్రీడా ప్రాంగణంలో పెద్ద ఎత్తున నిర్మాణ సామాగ్రి
- నిబంధనకు విరుద్ధంగా నిర్మాణాలు నిర్మాణ సామాగ్రి



శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : శంషాబాద్ మధుర నగర్ లోని 23వ వార్డు లో గల క్రీడా ప్రాంగణం అయితే ఈ క్రీడా ప్రాంగణానికి నిత్యం చిన్నారులు అక్కడ ఏర్పాటు చేసిన ఆట వస్తువులతోటి జిమ్ములతోటి ఆటవిడుపు కోసం వచ్చి వెళుతుంటారు. అయితే గత నెల రోజులుగా ఈ క్రీడా ప్రాంగణం పక్కనే ఓ నిర్మాణదారుడు ఇంటి నిర్మాణం చేస్తూ ఇంటి సామాగ్రి మొత్తం కూడా ప్రాంగణంలోనే హిస్టారీతిగా కంకర ఇసుక ఇనుప సామాగ్రి గ్రౌండ్ మొత్తం కూడా ఎక్కడపడితే అక్కడ వేయడంతో ఆ క్రీడా ప్రాంగణంలోకి రావాలి అంటే ఈ నిర్మాణ సామాగ్రినంత దాటుకొని రావాల్సిన దుస్థితి. ఇలా ఓ నిర్మాణదారుడు యదేచ్ఛగా పార్కు స్థలంలో సామాగ్రినంత ఇష్ట రీతిన సామాగ్రి వేసి నిర్మాణం చేపడుతుండడం తో స్థానికులు కాలని వాసులు ఆరోపిస్తున్నారు ఇక్కడ గృహ నిర్మాణాలు 111 జీవో పరిధిలో వస్తాయి కాబట్టి అనుమతి లేదు నిర్మాణాలు జరుగుతున్నాయి అది అలా ఉంచితే క్రీడా ప్రాంగణంలో హిస్టారీతిగా నిర్మాణ సామాగ్రి వేయడం ఎంతవరకు సమంజసం గతంలో ఈ క్రీడా ప్రాంగణం ప్రభుత్వ స్థలం ఈ క్రీడా ప్రాంగణం చుట్టూ ఇనుప ఫెన్సింగ్ సైతం వేశారు. మరి ఈ పార్కు ప్రాంతం లోనే ఓ వైపున ఇంటి నిర్మాణం చేస్తున్నారు. దీనికి తోడు నిర్మాణ సామాగ్రి విచ్చల విడిగా పార్కు లో వేసి నిర్మాణాలు చేసుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.



# కొత్తూరులో కొత్త పంచాయితీ...!

**మొదటిపేజీ తరువాయి...** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పరిధిలో తుప్పర గోపయ్య తన వారసులతో కలసి సర్వేనెంబరు 73అ1అ లో తనకున్న రెండెకరాల భూమిని త్రివిక్రమ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ రిప్రజెంటేటెడ్ బై మోహన్‌రావ్ 2007 లో డాక్యుమెంట్ 6535/2007 ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు. అయితే సదరు వ్యవసాయ భూమిలో వెంచర్ చేసిన మోహన్‌రావ్ అప్పట్లో గ్రామ పంచాయితీకి ఇవ్వాల్సిన పదిశాతం భూమిని ఇవ్వకుండా మొత్తం ప్లాట్లను అమ్ముకున్నాడు.

జాతీయరహదారి విస్తీర్ణం పెంచి ...

తుప్పర గోపయ్యకు 73 సర్వే నెంబరులో 2-38 గుంటల భూమి జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గోపయ్యకు చెందిన ఎనమిది గుంటల భూమి పోవడంతో ప్రభుత్వం ద్వారా 57 వేల 8 వందల రూపాయలు నష్టపరిహారం అందించారు. బెంగుళూరు జాతీయ రహదారి 150 ఫీట్లుగా విస్తరణ జరిగిన తరువాత మోహన్‌రావు వెంచర్ నిర్వహణ చేపట్టాడు. అయితే రోడ్డుకు ఒక పక్క 75 ఫీట్ల విస్తీర్ణం వదిలేసే బదులు మోహన్‌రావ్ ఏకంగా 100 ఫీట్ల విస్తీర్ణాన్ని వదిలేసి తనకు రిజిస్టర్ చే సిన పూర్తి వైశాల్యంలో 23 ప్లాట్లను చేసి అమ్మకాలు చేశాడని బాధిత రైతులు వాపోతున్నారు. ఆ సమయంలోనే తుప్పర గోపయ్యతో పాటు అతని వారసులు, కుటుంబసభ్యులు ఇది తప్పని అడ్డుకున్నారు.

**పదిశాతం భూమితో పాటు పక్కనోడి పొలాన్ని కాజేశారు...**

తుప్పరి గోపయ్య తనకున్న రెండెకరాల ముప్పై ఎనమిది గుంటల భూమిలో నుండి 8 గుంటల భూమి రోడ్డు విస్తరణలో పోగా 2 ఎకరాలను మోహన్ రావ్‌కు విక్రయించాడు. ఇందకా 30 గుంటల భూమి గోపయ్యకు మిగిలి ఉంది. అయితే రోడ్డు విస్తీర్ణానికి అదనంగా స్థలాన్ని వదిలి రెండెకరాలలో వెంచర్ చేసిన త్రివిక్రమ్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం పదిశాతం భూమిని గ్రామ పంచాయితీ కి ఇవ్వకపోవడంతో పాటుగా అదనంగా తమ పొలాన్ని కబ్జాచే సి అమ్ముకున్నాడని దళిత రైతులైన తుప్పరి గోపయ్య కుమారులు లబోదిబోమంటున్నారు. రోడ్డు వైపు ఎక్కువగా వదిలిన స్థలానికి బదులుగా పక్కనే ఉన్న తమ స్థలం చూపి కొత్తూరుకు చెందిన నాయకుడికి అమ్మివేశాడని ఆరోపిస్తున్నారు.

## మున్సిపల్ చైర్మెన్ భర్త దౌర్జన్యం చేస్తున్నాడు – బాధితులు



బాధితుడు తుప్పరి బాల్‌రాజ్

ఒక పథకం ప్రకారం లేఔట్‌లో లేని తమ స్థలాన్ని వెంచర్ నిర్వాహకుడైన మోహన్‌రావ్‌తో కలసి కొత్తూరు మున్సిపల్ చైర్మెన్ భర్త దేవేందర్ యాదవ్ కొనుగోలు చేశాడని , ఇది పూర్తిగా అక్రమమని తుప్పరి గోపయ్య కుమారులు బాల్‌రాజ్, రాములుతో పాటు వారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మా స్థలంలో మేము పనిచేసుకుంటుండగా పలుమార్లు దేవేందర్ యాదవ్ పోలీసులను పిలిపించి తమను ఇబ్బంది పెట్టారన్నారు. పోలీసులు కూడా వాస్తవాలు గ్రహించకుండా వారు చెప్పినట్లు విని దళిత రైతులమైన తమను తీవ్ర ఇబ్బందులు పెట్టారన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులు ఒకవైపే ఉండి తమగోడు వినలేదని ఆరోపించారు. సివిల్ తగాదాలో తలదూర్చిన పోలీసులు తమను అర్థరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్భంధించి హింసించారని బాధితులు మీడియా ముందు చెప్పడం గమనార్హం. రాజకీయ గత ప్రభుత్వ పెద్దల పలుకుబడితో జరిగిన ఈ తతంగంపై జిల్లా కలెక్టర్ తదితర సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించాలని బాధితులు వాపోతున్నారు.



బాధితుడు తుప్పరి రాములు

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షణీయం

★ ప్రముఖ వ్యాపార వేత్త ఆకుల రాజయ్య

★ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి





మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షణీయమని ప్రముఖ వ్యాపార వేత్త ఆకుల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మంథని శివ యాదవ్ ఏర్పాటు చేసిన శివ డాక్యుమెంటేషన్, రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తన సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. నాణ్యమైన సేవలతో ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మంచాల మండలం భవిష్యత్‌లో శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోవాలని ఆకుల రాజయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్, చెన్నారెడ్డి గూడ మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్,పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్, చీదేడ్ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, అస్మత్‌పూర్ మాజీ సర్పంచ్ నౌసు హరిప్రసాద్, మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏర్పుల సురేష్, పాతులోత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ప్రజలే రక్షించాలి : టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 17): నేటి సమాజంలో ప్రజాస్వామ్యాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి తమ కర్తవ్యాలను నిర్వహించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పిలుపునిచ్చారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న అరాచకాలకు గల కారణాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు మళ్లీ అధికారంలోకి ఎలా రావాలో అని చూస్తారే గానీ సమాజంలో జరిగే అరాచకాలను ఏ విధంగా అడ్డుకోవాలో అనే ఆలోచన మాత్రం చేయరన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్ని ఏళ్లు అయినప్పటికీ మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ప్రజలంతా తమ బాధ్యతను మరవకుండా తప్పు జరిగితే ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవడమే అని అన్నారు. ప్రతి ఒక్కరు మనకెందుకులే అని అనుకుంటే దుర్మార్గం పెరిగిపోతుందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలోనే నీతి, నియమాలు, సమాజం పట్ల అవగాహన వంటి వాటిపై పాఠ్యాంశాలు బోధించాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలన్నారు. కొన్ని వ్యవహారాల్లో పాలకులకు ఇష్టం లేకపోయినా ప్రజల ఒత్తిడి మేరకు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మంజుల, అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను టార్గెట్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి : బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) ః దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. గురువారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.... ముత్యాలమ్మగుడిలో విధ్వంసం సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో దేవాలయాలు, హిందువులపై దాడులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ ఒక వర్గం వారు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మత ఘర్షణలు రేకెత్తి అలజడులు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి ఘటన పై రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులెవరు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైన హిందువులంతా ఏకం కావాలని కోరారు. హిందూ సమాజాన్ని దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులపైనే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. హింసను ప్రేరేపించే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులుగౌడ్, చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు శర్వలింగం, బీజేవైఎం జిల్లా సెక్రటరీ ఇంద్రసేనారెడ్డి తదితరులు ఉన్నారు.



## జె యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

★ఎస్సీ ఎస్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాల కోసం యూట్యూబ్ ఛానల్

★అణుగారిన వర్గాల కోసం అనునిత్యం...




బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 17): జె ఛానల్ జనం కోసం ఎస్సీ ఎస్టీ బీసీల కు జరుగుతున్న అన్యాయాల కోసం యూట్యూబ్ ఛానల్ విద్యానగర్లో మట్ట జయంతి గౌడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మీర్పేట్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి బీసీ ఉద్యమ నేత గుజ్జు కృష్ణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదగా యూట్యూబ్ జె ఛానల్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్ల నుండి ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఎస్సీ ఎస్టీ బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పేవారు. వెనుకబడిన వారిని ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై అందరు ముందుకు వచ్చి మనందరం రాజకీయంగా ఎదుగుతూనే మనందరి సమస్యలు తీరుతాయని అన్నారు. కొత్తగా ఏర్పడిన యూట్యూబ్ జె ఛానల్ నిరుపేదలందరికీ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఛానల్ యజమాన్యం మట్ట జయంతి గౌడ్ విచ్చేసిన ఆధితులను శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17 ) : మండల పరిదిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన గిరమోని శాంతమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుదవారం మృతి చెందింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా శాంతమ్మ మృతి విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతురాలి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమవతి రామస్వామి, యాదయ్య, పెంటయ్య, అంజయ్య, శేఖర్, యాదయ్య, రామస్వామి, మల్లేష్, చెన్నయ్య, కృష్ణయ్య, భగవంత్, శ్రీశైలం, వినోద్, ప్రశాంత్, సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటాం



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటామని మత్స్య సహకార సంఘం నాయకులు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం గ్రామంలో గండి చిన్న భీమయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా గ్రామ మత్స సహకార సంఘం డైరెక్టర్ పేర్కొంపల్లి మొగులయ్య, గండి సిద్దయ్య ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘా సభ్యులు సాయన్న, కొండ రాములు, నర్సింలు, చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**మర్పల్లి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన సోమారపు శంకరయ్య (61) ప్రమాదవాషత్తు వాగులో పడి మృతి చెందాడు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి గురువారం శంకరయ్య అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపించారు. స్థానిక మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ యాదవ్ గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు ఆంజనేయులు, లక్షమయ్య, మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన విఠల్ నాయక్....

### దత్తత్రేయ స్వామి వారి సన్నిధిలో పూజలు



తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): కర్ణాటక రాష్టంలోని గుల్బర్గా జిల్లా గానుగ పూర్ లో వెలసి ఉన్న శ్రీ దత్తత్రేయ స్వామి వారి ఆలయంలో గురువారం నాడు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.మంత్రి పొన్నం తో కలిసి తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విఠల్ నాయక్ పూజలో పాల్గొన్నారు.మంత్రి పొన్నం కు, విఠల్ నాయక్ కు ఆలయ పూజారులు స్వాగతం తెలిపి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.దత్తత్రేయ స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. గురు పౌర్ణమి రోజు స్వామి వారిని దర్శించుకోవడం మహా భాగ్యం అని మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు.

# అయ్యప్ప దర్శనానికి పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములు





**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)** కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి మూడవ సారి పాదయాత్రగా అయ్యప్ప సేవా సమితి గంట స్వాములు మోత్కూరు చెన్నయ్య, బి.పవన్ ప్రసాద్ పాదయాత్ర చేస్తు గురువారం బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి దేవాలయంలో, ఘణాపూర్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు అంగడి ఈశ్వరయ్య మాలె రాములు గౌడ్, శివ గురు స్వామి చంద్రశేఖర్ పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు దత్తు, సాయి కుమార్ గౌడ్,పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మల్లిఖార్జున సేవా సమితి గురు స్వాములు చాపల పెంటయ్య,బి.కేశవులు, రాఘవేంద్ర చారి,గుడాల బాబు,మహేందర్,అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (అక్టోబర్ 17): వికారాబాద్ జిల్లాలో అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ భూమి పూజ చేశారు. పట్టణంలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో అర్ధ ఎకరా భూమిలో సుమారు 5 కోట్ల వ్యయం అంచనాతో అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. భావన నిర్మాణం యొక్క ప్లాన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ నాయక్, పరిగి ఎమెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ , ఐటిఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు, టి జి ఐ ఐ సి సిబంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయణ రచయిత వాల్మీకి......





## -పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్
## -డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

**మేడిపల్లి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు వాల్మీకి జయంతి వేడుకల నేపథ్యంలో నగర మేయర్ అమర్ సింగ్ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... రామాయణాన్ని మధుర కావ్యంగా మలిచి మానవ జాతికి సన్మార్గన్ని నిర్దేశించిన మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి అని కొనియాడారు. రామాయణాన్ని రచించడమే కాదు సంస్కృత భాషకు ఆధి కవిగా కూడా ప్రసిద్ధి గాంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కమీషనర్ త్రిలేశ్వర్ రావు,కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,అనంత్ రెడ్డి,కౌడే పోచయ్య,కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,బొడిగే కృష్ణ శ్రీధర్ రెడ్డి, యాసారం మహేష్,బండారి రవీందర్,ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు డిఈ సాయినాథ్ గౌడ్ రెవిన్యూ ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి వీర ఆంజనేయ స్వామీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్థలాలు పార్క్ స్థలాలు కబ్జాల వెనుక మేయర్ హస్తం ఏమైనా ఉందా....?

▶▶ బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఏ అధికారులైన మేయర్‌కు వత్తాసు.. ▶▶ పలుమార్లు స్వయంగా మేయర్ కు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా... ▶▶ మేయర్ నిర్లక్ష్యం కారణంగానే కబ్జాలు అక్రమణాలు జరుగుతున్నాయా..! ▶▶ కాలనీ అధ్యక్షులే షాడో మేయర్ తో కుమ్మక్కై సెటిల్మెంట్ జరుగుతున్నాయా ▶▶ బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 17): బడంగ్పేట్ కార్పొరేషన్ లో వివిధ విభాగాలలో కలిసి పని చేయడం వల్ల ఇంత కబ్జాలు జరుగుతున్న ఏన్ని ఫిర్యాదులు చేసిన ఏలాంటి విచారణ జరపడం లేదుఅని భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....ముమ్మాటికి పార్కులు ఖాళీ స్థలాలు కబ్జా జరిగింది వాస్తవం వాటి అక్రమాలు బయటకు తీయాలి అన్నారు. కబ్జాలు చేసిన వారిని వదిలిపెట్టేది లేదునీబడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నించారు...? బడంగ్పేట్ కార్పొరేషన్ లో పార్కు స్థలాలు,ఓపెన్ స్థలాలు కబ్జా జరుగుతున్న మేయర్ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని అన్నారు. 743,......749, సర్వే నెంబర్లు కబ్జా జరిగిన టిపిఓ అధికారులు పట్టించుకోవడంలేదని ఏకంగా మున్సిపల్ శాఖ అవినీతికి మాయంగా మారిందని ఆయన అన్నారు. అక్రమాలకు అనుమతులు ఆగస్టు 11, 2023లో చంపాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ఒకే రోజు 23 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేశారు. తిరిగి మళ్ళీ నాలుగు ప్లాట్లను రీసెల్ చేసి మళ్లీ రిజిస్ట్రేషన్ చేశారు. ఇదంతా జరుగుతుందని స్వయంగా మేయర్ కు కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఆధారాలతో సహా ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తున్న ఎలాంటి ప్రాథమిక విచారణ చర్యలు లేకుండా కాలయాపన చేస్తూ పాలకవర్గంతో కుమ్మక్కైన మేయర్ అని పేర్కొన్నారు. ఇదంతా జరుగుతున్న మళ్లీ ఆగస్టు 14న లో కలిపి రెండవ స్థలంలో రిజిస్ట్రేషన్ చేశారు. ఇది ఇలా జరుగుతుండగా బాలాపూర్ గ్రామ వాసులు 75/1 సర్వేనెంబర్ 2200 గజాలు ఆక్రమణ జరిగిందని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదునీ అన్నారు. మేయర్ ఎందుకు స్పందించడం లేదని వెంకటారెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఈ కబ్జాల వెనుక మేయర్ హస్తం ఏమైనా ఉందా అని ప్రజలు ఫిర్యాదు చేసిన వారు వాపోతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఇన్ని కబ్జాలు జరుగుతున్న మేయర్ హస్తం లేకపోతే ఎందుకు విచారణ జరిపించడం లేదు ఎందుకు ఎంక్వయిరీ చేయడం లేదు అని వెంకటారెడ్డి ప్రశ్నించారు. బడంగ్పేట్ మున్సిపల్ ఆఫీసులో వంద రూపాయలు లంచం తీసుకోకుండా ఏ ఒక్క పని అయినా జరుగుతుందా అని ఆయన అన్నారు. కార్పొరేషన్ అధికారులు ఏ విభాగాల్లోనైనా అధికారులు వత్తాసు పలుకుతున్నారన్నారు. పార్కు స్థలాలు, ఓపెన్ స్థలాల కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు, అవసరమైతే ఎంత దూరమైనా వెళ్తామని ఆయన అన్నారు. ఇప్పటికైనా మేయర్ స్పందించాలని లేకపోతే మేయర్ హస్తం ఉందని అనుకోవాల్సిన వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు కార్పొరేటర్ లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, రామ్ రెడ్డి, మోతిలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమం

★వ్యవసాయాధికారిణి అరుణకుమారితో కలిసి క్షేత్రస్థాయిలో పత్తిపంట పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన కృషి విజ్ఞానకేంద్రం, కేంద్రీయ మెట్టపరిశోధన స్థానం శాస్త్రవేత్తలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17): మాడ్గుల మండల కేంద్రంలోని రైతువేదికలో హైద్రాబాద్ రాజేంద్రనగర్ కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా కేంద్రీయ మెట్ట పరిశోధన స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో గురువారం అధిక సాంద్రత పత్తిపంట సాగుచేసిన రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రదినోత్సవంలో భాగంగా మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి నాగ్‌పూర్ కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, నోడల్ ఆఫీసర్ ఏ. అమృత ముఖ్య అతిధిగా హాజరై అధిక సాంద్రత పత్తి పంట వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. అనంతరం ఏఓ అరుణకుమారి, ఏఇఓలతో కలిసి కృషి విజ్ఞానకేంద్రం, కేంద్రీయ మెట్టపరిశోధన స్థానం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో సాగుచేసిన అధికసాంద్రత పత్తి పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రకాంత్, విజయ్‌కుమార్, గౌతమ్‌చౌహాన్, సునీల్, హరి, మండలంలోని వివిధ వ్యవసాయ క్లస్టర్ల విస్తరణాధికారులు రాజేష్‌నాయక్, జ్యోత్స్న, భార్గవి, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.



# మినీ అంగన్‌వాడీ టీచర్ల వేతనాలు పెంచాలి : సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) : అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేవెళ్ల సీడీపీవో కార్యాలయంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధాతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... జనవరి నెలలో తెలంగాణ ప్రభుత్వం 4000మంది మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 4విడుదల చేశారని, జనవరి, ఫిబ్రవరి, మే, జూన్ నెలలో మెయిన్ టీచర్లతో సమానంగా వేతనాలు చెల్లించారని మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో పాత పద్దతిలోని వేతనాలు చెల్లించారన్నారు. ఈవిషయం ఐసీడీఎస్ అధికారుల దృష్టికి, ఐసీడీఎస్ మంత్రి సీతక్కకు యూనియన్ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చామని, మినీ టీచర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఐసీడీఎస్ అధికారులను అడిగితే 4000మంది మినీ టీచర్ల డేటా ఆర్థిక శాఖ ట్రెజరీ వద్ద అప్డేట్ కాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి సీతక్క స్పందించి మినీ అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్‌లోని నాలుగు మండలాల మినీ టీచర్లు పాల్గొన్నారు.

# కేశంపేట్ సిఐని కలసిన మహిళా నాయకులు





కేశంపేట్ సీఐ నరహరికి సన్మానం చేసిన మహిళా నాయకురాలు


కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): మండల పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సీఐ నరహరి నీ గురువారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కమిటీ సభ్యులతో ,సన్మానం చేయడం జరిగిందని మేజర్ న్యూస్ తో అనసూయమ్మ తెలిపారు.సీఐ ని కలసిన వారిలో అస్మా బేగం,సుజాత,లలిత,లక్ష్మి, అరుణ, లలిత, నర్సమ్మ, మణెమ్మ,రజియా, తదితరులు ఉన్నారు.

## నందివనపర్తిలో నూతన దేవాలయం ప్రారంభ మహోత్సవం

### శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

యాచారం, మేజర్ న్యూస్ : (అక్టోబర్ 17): మండల పరిధిలో ఆలయాలకు నిలయమైన నంది వనపర్తి గ్రామంలో నేడు శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, నందివనపర్తి ఆర్యవైశ్య సంఘం ఆహ్వాన పత్రికతో తెలిపారు. నేటి ఉదయం నుంచి ఆదివారం వరకు పూజ కార్యక్రమాలతో దేవాలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు, నేడు ఉదయం 8-00 గంటల నుండి సాయంత్రం 7-30గంటల వరకు గణపతి పూజ, యాగశాల ప్రవేశం మొదలుకొని అఖండ దీపారాధన వరకు తదితర కార్యక్రమాలు ఉంటాయని,శనివారం మూల మంత్ర హోమం, రుద్రాభిషేకం,యంత్ర బింబాభిషేకం,కుంకుమార్చన, ఆఖరి ఆదివారం రోజు యంత్ర, విగ్రహం ప్రాణ ప్రతిష్ట అనంతరం వీరభద్రేశ్వర భక్త బృందం తో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, భక్తులు పాల్గొనాలని ఆర్య వైశ్య సంఘం నందివనపర్తి కోరారు.

## పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ : కౌన్సిలర్ రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 17): సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండగా ఉంటుందని కౌన్సిలరు బాదావత్ రవినాయక్ అన్నారు.గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ బాసగూడతండా కు చెందిన నరేష్ కు 30000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని నరేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. సరోజ బాయ్‌కు గత ఐదు నెలల ముందు ఆరోగ్య సమస్యలు రావడంఆ హాస్పిటల్ కైనా ఖర్చుల బిల్స్ తీసుకొని కౌన్సిలర్ రవి నాయక్ కు సంప్రదించడంతో రవి నాయక్ మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసి వచ్చిన ఆ ఒక అమౌంట్ చెక్కుని ఆ కుటుంబ సభ్యులని పిలిచి ఆ ఒక్క చెక్కు అందించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ... గత 15 సంవత్సరాల నుండి మాలాగా ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తామని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని లాల్ సింగ్ తండా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోపాల్ నాయక్ కు రూ.1లక్ష 50వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకుసీఎం రిలీఫ్ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు రాంచందర్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్, మండల నాయకులు విష్ణు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### -మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**ఆధ్యాత్మికతనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ శ్రీ గురుకృప ఫంక్షన్ హాల్లో కాంగారి లక్ష్మి ఆంజనేయుల దంపతులు నిర్వహించిన చండీ హెూమం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక భావాలు కలిగే విధంగా చండీ హెూమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## బషీరాబాద్ మండలంలో వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న బిఎస్ ఆర్.....




**బషీరాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**బషీరాబాద్ మండల కేంద్రంలో నూతన వస్త్రాలయం (అషుతోష్ రెడీమేడ్ గార్మెంట్స్ )మరియు జై భవానీ హెూటల్ లను బుయ్యని శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రారంభము చేసి వ్యాపార యాజమాన్యానికి శుభాభినందనలు తెలిపారు.అదే విధంగా మండలం పరిధిలోని ఎక్మాయి గ్రామంలో నాదిరేగా గోపాల్ కొడుకుల పుట్టు పంచల మహెూత్సవం లో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,వెంకటేష్ మహారాజ్,గౌలి శ్రీకాంత్,రమేష్ దాదా,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో వాల్మీకి జయంతి....

### -నివాళి అర్పించిన అధికారులు, సంఘం నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్ 17):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఆద్వర్యం లో కలెక్టరేట్ లో బీసీ అభివృద్ధి శాఖ ఆఫీస్ లో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.రాజేశ్వర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యం.డి.యాసిన్ అలీ, వాల్మీకి సంఘం అధ్యక్షులు హనుమంతు, ఉపాధ్యక్షులు రాజు, జనరల్ సెక్రటరీ రాములు, వాల్మీకి సంఘం నాయకులు వెంకటరమణ, లక్ష్మన్,



నర్సిములు, మద్దిలేటి, అయ్యన్న, సుధాకర్, నరసింహం, రవి, వెంకటయ్య, పన్నురప్ప, జిల్లా వెనుకబడిన తరగతులఅభివృద్ధిశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 21న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా...

### -ప్రభుత్వ ఐ.టీ.ఐ. ప్రిన్సిపాల్ శంకరయ్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( అక్టోబర్, 17):** ఈ నెల 21న, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అల్వాల్ లోని ప్రభుత్వ ఐ.టి.ఐ లో ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా ను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య తెలిపారు.ఈ అప్రెంటిస్ మేళాకు ఐ.టి.ఐ పాసై , 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు పాల్గొనవచ్చు..ఈ అప్రెంటిస్ మేళకు ప్రభుత్వ సంస్థలైన బి.ఈ.ల్ టి.ఎస్.ఆర్టీసీ ప్రైవేట్ సంస్థలైన మేధా సర్వో డ్రైవ్స్ , లింక్ వెల్, సెంక్రూప్ ఇండస్ట్రీస్ ఇండియా, ఏరో స్పేస్ , మెకానికల్ ప్రొడక్షన్ ఆటోమొబైల్ సర్వీస్, వేం టెక్నాలజీ, రానే ఇంజిన్ వోల్స్, గౌర ఏరో స్పేస్, హెచ్.బి.ఎల్, వరుణ్ మోటార్స్ తదితర 20 నుండి 40 కంపెనీలు పాల్గొననున్నాయని ఆయన వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులి ఒరిజినల్, జీరాక్స్ కాపీ సర్టిఫికెట్స్, బయోడేటా తీసుకొని ఈ అప్రెంటిస్ మేళకు హాజరు కావాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు ఈ సెల్ నెంబర్ కు( 9849188346 ) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.



# టెక్నీకల్ అసిస్టెంట్ కిరణ్ కు నివాళులు అర్పించిన అధికారులు, తోటి ఉద్యోగులు ....

### గుండె పోటుతో మృతి చెందిన కిరణ్

**తాండూరు ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** తాండూరు మండలం లో టెక్నీకల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ మృతి చెందడంతో గురువారం నాడు ఆయన స్వ గ్రామ నికి వెళ్లి పలువురు అధికారులు, సిబ్బంది కిరణ్ కు నివాళు లు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిరణ్ రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. కిరణ్ సొంత గ్రామమైన ధారుర్ మండలం నాగ సమందర్ వికారాబాద్ జిల్లా డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాస్, ఏ పి డి సరళ తో పాటు పెద్దేముల్, తాండూరు, యాలాల, ధారుర్, బషీరాబాద్, మండలాలతో పాటు వివిధ మండలాలకు చెందిన అధికారులు వెళ్లి కిరణ్ కుమార్ మృతు దేహానికి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి అని వారు పేర్కొన్నారు.నివాళులు అర్పించిన వారిలో



ఈ సి లు కృష్ణ (పెద్దేముల్ ),మధుసూదన్ రెడ్డి (తాండూరు ),టి ఏ లు శ్రవణ్ కుమార్ గౌడ్, తో పాటు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు.

# పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వాటర్ నమూనాలను సేకరించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 17) :** చెంగిచెర్ల కబేళా వ్యర్థాలతో మున్సిపాలిటీ పరిసరాలు కాలుష్యమైతున్నాయని మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో చేసిన పిర్యాదుకు స్పందించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు గురువారం నారపల్లి ప్రాంతంలోని పెద్ద చెరువులో శాంపిల్ సేకరించారు. చెంగిచెర్ల కబేళా నుండి వ్యర్థాలు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి, పోచారం, అన్నోజిగూడ పరిసర ప్రాంతాలకు విస్తరించడంతో చెరువులు, బోరు బావులు కాలుష్యం కావడంతో పాటు దుర్వాసన వస్తున్నాయని, దీనితో వివిధ రకాల వ్యాదుల బారిన పడుతున్నారని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వాపోయారు. ఎట్టకేలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు, మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డికి పిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులు మున్సిపాలిటిలోని పలు ప్రాంతాలలో పర్యటించి శాంపిల్ సేకరించారని, కబేళా యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ మహేష్, కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్,



కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్ రెడ్డి, నాయకులు సుర్వీ శ్రీనివాస్ గౌడ్, అబ్బవతిని నర్సింహా, మోటుపల్లి శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోముల గ్రామ ఇందిరమ్మ కమిటీ ఎన్నిక

★ గ్రామ ప్రత్యేకాధికారి డా. సుధారెడ్డి ★ పంచాయతీ కార్యదర్శి సుభద్ర ★ ఐదు మంది సభ్యులతో కమిటీ ఎన్నిక



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : మండలంలోని నోముల గ్రామంలో ఇందిరమ్మ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ గ్రామ ప్రత్యేకాధికారి డా. సుధారెడ్డి తెలిపారు. గురువారం పంచాయతీ కార్యదర్శి సుభద్ర అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఐదు మంది గ్రామస్థులు పల్లాటి జంగయ్య (ఎస్సీ), గంట కృష్ణ (బీసీ), ఎండీ రియాజ్ (మైనార్టీ), స్వయం సహాయక సంఘాల నుండి వల్లూరి కవిత, పల్లాటి శారద లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి డా. సుధారెడ్డి తెలపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గడిచిన పది సంవత్సర కాలంలో అప్పటి ప్రభుత్వం నిజమైన అర్హులకు ఏ ఒక్కరికి కూడా ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను మేము చేయకుండా గ్రామంలో నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పల్లాటి జయానందం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దండేట్కర్ రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు వల్లూరి ముత్యమయ్య, మేడ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్‌లు దూసరి లావణ్య, చింతకింది చక్రపాణి, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి పల్లాటి జగన్, బీఎస్పీ జిల్లా అద్యక్షుడు పల్లాటి రాములు, బీఆర్ఎస్ నాయకుడు పల్లాటి యాదయ్య, గ్రామస్థులు పల్లాటి రవీందర్, దూసరి శ్రీనివాస్ గౌడ్, పల్లాటి భాస్కర్, పల్లాటి బాల్‌రాజ్, మంగళారం రాములు, శంకర్, యంపల్ల తిరుమల్ రెడ్డి, మోకిల్ల ఉపేందర్ రెడ్డి, కసరమోని జంగయ్య, కందకట్ల జైపాల్ రెడ్డి దుబ్బాకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 13 వ వార్డులో రోడ్ల పటిష్టతకు చొరవ

– కార్పొరేటర్ ఆర్.మాలతీ నాగరాజు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 13 వ వార్డులో రోడ్ల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ ఆర్.మాలతీ నాగరాజు అన్నారు. గురువారం 13 వ వార్డులో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వెల్లడించారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీల సమస్యల పోరాటానికి కృషి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీల సమస్యల పోరాటానికి కృషి చేయడం జరుగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. గురువారం కిస్మత్‌పూర్‌లోని సివిల్ సప్లై హమీలను ఉద్దేశించి మాట్లాడారు. గురువారం కిస్మత్‌పూర్‌లోని సివిల్ సప్లై గోదాం హమాలి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వృద్ధప్యంలో ఆదుకునే పెన్షన్స్ సౌకర్యం లేకపోవడం వయసులో ఉన్నంత కాలం పని చేసే రిటైర్మెంట్ అయిన తర్వాత హమాలీల బ్రతులు అగమ్యగోచరంగా మారే పరిస్థితిలో ఉన్నందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 20 న ఆదివారం రాజేంద్రనగర్‌లో జరిగే హమాలీ సమావేశంకు అందరూ రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్త సమస్యలను గుర్తించి పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు, ఏఐటీయూసీ నాయకుడు శ్రీనివాస్‌చారి, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

– నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) : వాల్మీకి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రాసి అందరికీ ఆదర్శనీయంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్‌రెడ్డి, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అకౌంటెంట్ కృష్ణయ్య, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫీజ్ రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

★ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్




మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని, విద్యారంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజ్ రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని, ఆవేధన వ్యక్తం చేశారు. గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్‌షిప్ బకాయిలు రూ.2500 కోట్లు , రియంబర్స్‌మెంట్ రూ. 4000 కోట్లు పైగా బకాయిలు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. స్కాలర్‌షిప్స్ లేకపోవడంతో యాజామాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వలేని పరిస్థితి ఒక పక్క, విద్యాభ్యాసం పూర్తిచేసుకొని సర్టిఫికెట్లు పై చదువులు చదవలేక ఏం చేయాలో తెలియక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కంటే ప్రైవేట్ కళాశాలలోనే ఎక్కువమంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మహర్షి వాల్మీకి నివాళులు అర్పించిన నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్17) : ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నివాళులు అర్పించారు. మండల పరిదిలోని గట్టిఇప్పల పల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై వాల్మీకి మహర్షి విగ్రహారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో వాల్మీకి మహర్షి గొప్ప కవి అని ఋషులలో ఒకరిగా గౌరవించబడ్డ మహోన్నత వ్యక్తి అని వారు కొనియాడారు. అనంతరం రేణురెడ్డి, మండల కృష్ణయ్య నూతనంగా ఏర్పాటు చేసిన భవాని రియల్ ఎస్టేట్స్ కార్యాలయాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎదుల రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నాయకులు మండల కృష్ణయ్య, రేణురెడ్డి, రాజేందర్, రాజశేఖర్ శెట్టి, బద్దుల అంజయ్య, కానుగుల జంగయ్య, కోలా రమేష్, కిషన్, శేఖర్, అశోక్, శ్రీను, మచ్చేంధర్, అనంత రాములు, కొండల్, రాజు, రమేష్ , రాఘవేందర్, జీవ, పాండు, పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు మెడికల్ కిట్లను అందించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) : స్వామియే శరణం అయ్యప్ప అంటూ మహా పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వాములకు తమ వంతుగా మెడికల్ కిట్లను అందించడం సంతోషంగా ఉందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం గురుస్వామి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 100 మంది స్వాములతో అయ్యప్ప స్వామి మహాపాదయాత్ర కార్యక్రమం నిర్విరామంగా సాగాలని కోరుకుంటూ వారికి మెడికల్ కిట్లను అందజేశారు. అన్నదానం కార్యక్రమంను అనంతరం నిర్వహించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం- ముగ్గురు మృతి

***మొదటిపేజీ తరువాయి...*** హర్షవర్ధన్ ను హాస్టల్ లో దింపడానికి మన్నెగూడ వైపుగా బైక్ పై వస్తుండగా హైదరాబాద్-1 డిపో టీఎస్ 34 జెడ్ 0020 నంబర్ కలిగిన బస్సు టక్కరి ఇవ్వగా మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలంలో డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, విజిలెన్స్ డిఎస్పి మహంకాళి, రామమూర్తి, హైదరాబాద్-1 డిపో మేనేజర్ కృష్ణారెడ్డి, పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ, వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు. అనంతరం గంటలోనే ముగ్గురు యువకులు వెళ్తున్న బైక్ ను తప్పించబోయి లారీ అదుపుతప్పి రోడ్ సైడ్ గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు.

## ఎస్పీ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పట్టణ సీఐ బి.భీమ్ కుమార్ .....



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**వికారాబాద్ టౌన్ నూతన సిఐ గా బుధవారం బాధ్యతలు చేపట్టిన బి.భీమ్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కే.నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేశారు.

## విడుతల వారిగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తా..

★ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ



**మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15 వ డివిజన్ రాజలింగం కాలనీ ఫేజ్ - 2లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సుమారు 20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణా పనులను మేయర్ అజయ్ యాదవ్ స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ హాజరై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ లో మౌళిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, డివిజన్ ను అన్నివిధాలా అభివృద్ధి చేసి కార్పొరేషన్ లోనే 15 వ డివిజన్ ను ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు.డివిజన్ లో విడుతల వారిగా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టడంజరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ సాగుతో ఎంతో మేలు

★ రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ



**పూడురు మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించే పంటలను సాగు చేసుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో ఏవో తులసి రామ్ తో కలిసి కుసుమ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతం కుసుమ పంటకు అనువైన నేలలు ఉన్నాయని అన్నారు. రైతులు తక్కువ సమయంలో ఈ పంటను సాగు చేయవచ్చున్నారు. అధిక లాభాలు వస్తాయి అని తెలిపారు 15రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే అగ్రికల్చర్ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీశైలం, రమేష్, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి కలకలం..

★ భయం గుప్పిట్లో స్థానికులు
★ వివిధ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
★ పలు గ్రామాలలో సంచరిస్తున్న చిరుత
★ సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన ఫారెస్ట్ సిబ్బంది



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): మండలం పరిధిలో రేండ్లగడ్డ తండాలో రాత్రి నాలుగు సిసి కెమెరాను ఏర్పాటు చేసినట్టు అటవీశాఖ సిబ్బంది తెలిపారు. చిరుత పులి దాడి చేయడంతో మృతి చెందిన ఎద్దు భయాందోళనకు గురి చేస్తున్న చిరుత పులి సంచారం విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫారెస్ట్ పోలీసు అధికారులు రక్షణ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. స్థానిక కాంగ్రెస్ నేతలు అందరూ అందుబాటులో ఉన్నామని భరోసా కల్పించారు. సంబందిత శాఖల అధికారులకు సంఘటనను దృష్టిలో ఉంచుకొని వేగవంతంగా పని చేయాలని కోరారు. పలు జాగ్రత్తలు సూచించారు వివిధ శాఖల అధికారులు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. చుట్టు ముట్టు సమిూప అడవి ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి రెండవ రోజు జుంటుపల్లి ప్రాజెక్టు, పటేల్ చింత తాండ,పేర్కంపల్లి తాండ,కుప్పన్ కోట్ గ్రామ పరిసరాలలో సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు గుర్తించారు. ప్రజలు పెంపుడు పశువుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి మేకలు గొర్రెలు ఆవులు, ఎడ్లు,గేదెలు కోళ్ళు ఒంటరి ప్రాంతంలో కట్టేసి ఉంచారాదు రైతులు రాత్రి పూట తెల్లవారు జామున ఒంటరిగాబయటకి వెళ్లరాదని పేర్కొన్నారు.

## వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం - చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 17) : వాల్మీకి జీవితం ఆదర్శప్రాయమని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మనుషులు సహజంగా తప్పులు చేస్తారని వాటిని సరిదిద్దుకొని జీవితాన్ని ఉన్నతంగా మలుచుకోవాలన్నారు. వాల్మీకి మహర్షి మాదిరిగానే నేటి యువతరం ఆలోచన చేయాలన్నారు. రామాయణ కావ్యాన్ని రాసిన గొప్ప మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు. వాల్మీకి వల్లే రామాయణ చరిత్ర వెలుగులోకి వచ్చిందని కొనియాడారు. చెడును వదిలి యువత మంచి దారిలో నడిస్తే ప్రతి ఒక్కరిలో వాల్మీకి మహర్షే కనబడుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వీ రవీందర్ గౌడ్, బాలగోని వెంకటేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, మేనేజర్ అంజన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. .

## కలెక్టరేట్‌లో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17):** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ముఖ్యఅతిథిలుగా హాజరైన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని అన్నారు. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, డిపిఆర్ఓ చెన్నమ్మ, గిరిజన




అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల అసిస్టెంట్ అధికారి భీమ్ రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విదేశీ విద్య ఉపకార వేతనానికి ధరఖాస్తులు దరఖాస్తు గడువు పొడిగింపు

★ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి. యన్ మల్లేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17): అంబేద్కర్ విదేశీ విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తు గడువు పొడిగింపు తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ వీద్యపథకం క్రింద జిల్లాలో అర్హులైన బిటెక్ పూర్తి చేసిన ఎస్సీ అభ్యర్థులు మాస్టర్స్ చదువుట కొరకు ప్రభుత్వము సూచించిన దేశాలలో యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని , న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా దేశాలలో విదేశీ విద్యనభ్యసించాలనుకునే ఆసక్తిగల మరియు అర్హులైన వారికీ ఉపకారవేతనము రూ 20.00 లక్షలు మంజూరుచేయడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి. యన్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తేదీ 29-10-2024 వరకు గడువు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పేర్కొన్నారు. మరియు అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన ధృవీకరణ పత్రములతో ఆ పాస్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అభ్యర్థులు పాటించాల్సిన మార్గదర్శకాలు
- అభ్యర్థులు వికారాబాద్ జిల్లా వాసులై ఉండాలి
- బి టెక్ లో 60% పైగా మార్కులు సాదించి ఉండాలి
- అభ్యర్థులు విదేశాలలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో దరఖాస్తు చేసుకొని ఐ-20 పొంది ఉండాలి
- ఎఖఉ/ఎకఅఖీ మరియు ఖీఉఊఔ/ఐఉఔఖీఖి కోర్సులలో అర్హత సాధించి ఉండాలి
- అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు కలిగి ఉండవలెను
- కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు మీ-సేవా ద్వారా పొంది ఉండాలి
- పాస్ పోర్ట్ మరియు వీసా కలిగి ఉండాలి
- ఏదైన జాతీయ బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలి.

# టీహెచ్ఎంఐసీఈతో అతిథి దేవోభవ ప్రారంభించిన ఆర్జీఐఏ




**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) :** ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్టీసీసీఐ నిపుణుల కమిటీ, టూరిజం, హాస్పిటాలిటీ, మీడియా, మైస్, ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ కమిటీ టీహెచ్ఎంఐసీఈ, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక శాఖ, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహకారంతో 'అతిథి దేవో భవ 2024' రెండో ఎడిషన్ను ప్రారంభించింది. పర్యాటకులకు ఆత్మీయ స్వాగతం మరియు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల నైపుణ్యాలు మరియు పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని 1000 మంది డ్రైవర్లకు మూడు రోజుల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ఇస్తున్నారు. భద్రత, భద్రతా చర్యలను పెంచడానికి క్యూఆర్ కోడ్ వ్యవస్థతో సహా భద్రతా శిక్షణ కోసం తెలంగాణ పోలీసు శాఖతో భాగస్వామ్యం ఒక కీలక అంశం ఈ సందర్భంగా జిహెచ్ ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ జిహెచ్ ఐఎఎల్ యొక్క సాంస్కృతిక విలువ ఆత్మీయత మరియు గౌరవంలో లోతుగా పాతుకుపోయింది. ప్రతి ప్రయాణికుడు మన అందమైన రాష్ట్రానికి అతిథి అని మేము నమ్ముతున్నాము మరియు వారిని సాదరంగా ఆహ్వానించాలి. ఒక ప్రయాణికుడు ప్రయాణం చేసినప్పుడు మొదటి ప్యాసింజర్ టచ్ పాయింట్ గా ఈ అనుభవంలో క్యాబ్ డ్రైవర్లు కీలక పాత్ర పోషిస్తారు. ఒక ప్రయాణికుడికి మంచి అనుభవం నగరం ఏమి అందిస్తుందనే భావనను పెంచుతుంది. ఆ నైపుణ్యాలను అందించడం, ఆతిథ్య ప్రయాణ అనుభవాలను అందించడంపై క్యాబ్ డ్రైవర్లకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం, తద్వారా మనం పర్యాటక స్నేహపూర్వక రాష్ట్రంగా మార్తా. టీహెచ్ఎంఐసీఈ చైర్పర్సన్ రాఖీ కంకారియా మాట్లాడుతూ మన రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు మొదటి కాంటాక్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్గా పనిచేసే 1,000 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సాధికారత, శిక్షణ ఇవ్వడం ద్వారా తెలంగాణలో పర్యాటక అనుభవాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక అనుభవాన్ని పెంపొందించాలన్న తమ నిబద్ధతకు అతిథి దేవో భవ 2024 నిదర్శనమన్నారు. మా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు అవసరమైన నైపుణ్యాలు మరియు పరిజ్ఞానంతో సాధికారత కల్పించడం ద్వారా, మా రాష్ట్రానికి వచ్చే ప్రతి సందర్శకుడికి సాదరమైన, సురక్షితమైన మరియు చిరస్మరణీయమైన స్వాగతం లభించేలా చూస్తున్నాము. ఆర్జీఐఏలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి 100 కు పైగా క్యాబ్ డ్రైవర్లు హాజరయ్యారు. ఇది సేవా ప్రమాణాలు మరియు కస్టమర్ సంబంధాలను మెరుగుపరచడం, వృత్తిపరమైన ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు ప్రయాణీకులను స్వాగతించడంపై దృష్టి సారించింది. అధిక ఛార్జీలు వసూలు చేయవద్దని డ్రైవర్లకు సూచించారు మరియు సురక్షితమైన, అంతరాయం లేని ప్రయాణాన్ని నిర్ధారించడానికి శిక్షణ ఇచ్చారు. అత్యవసర ప్రతిస్పందన కోసం అపోలో వైద్య బృందం సిపిఆర్ శిక్షణను కూడా అందించింది.

నాంపల్లి బస్టాండ్, కాచిగూడ బస్టాండ్, ఎంజీబీఎస్/ఇమ్లీబన్ బస్టాండ్, సికింద్రాబాద్ బస్టాండ్, జూబ్లీ బస్టాండ్, ఎర్రగడ్డ, శంషాబాద్లోని రాజీవ్గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తదితర ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది.ఈ కార్యక్రమం స్థానిక పర్యాటకం మరియు భద్రతా చర్యలను వివరించే క్యూఆర్ కోడ్లతో హాల్మార్క్ స్టిక్కర్లను ప్రవేశపెట్టింది, ఇది డ్రైవర్లకు వారి వాహనాల కోసం పంపిణీ చేయబడింది. ఈ క్యూఆర్ కోడ్లు ప్రయాణికులకు అవసరమైన భద్రతా సమాచారాన్ని అందిస్తాయి. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని, తెలంగాణ పోలీస్ శాఖ శిక్షకులు, భద్రతా సమాచారాన్ని అందిస్తుందన్నారు.

## జాతీయ అండర్ 19 రెజ్లింగ్ పోటీలకు ఎన్నికైన తనిష్క్ యాదవ్

**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) :** అక్టోబర్ 23న ఢిల్లీలో జరగనున్న జాతీయ రెజ్లింగ్ అండర్ 19, 70 కిలోల విభాగంలో శంషాబాద్ శ్రీ నారాయణ కాలేజీకి చెందిన జాజాల నితీష్ యాదవ్ తండ్రి రుద్ర కుమార్ ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో ఎన్నికైన సందర్భంగా శ్రీ నారాయణ కాలేజీలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రోత్సహించారు. అతడికి రెజ్లింగ్లో శిక్షణ ఇప్పించిన తల్లిదండ్రులను ప్రశంసిస్తూ తనీష్ యాదవ్ కు శిక్షణ ఇచ్చిన జై భవాని వ్యాయాంశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంబాబు తో పాటు కళాశాల యాజమాన్యం, రాజు, దేవేందర్, కేశవర్ధన్ రెడ్డి, పలువుర అధ్యాపకులు పాల్గొన్నారు.




# ఈ రహదారి ఇంతేనా...!





**కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** షాద్ నగర్ నుండి ఆమన్ గల్ వెళ్లే రహదారి (ఆర్ అండ్ బి) రోడ్ రవాణా మరియు ఇతర రాష్ట్రాలకు గుంటూరు, నాగార్జునసాగర్, శ్రీశైలం ,వెళ్లేందుకు ప్రజలకు ఎంతో సౌకర్యం ఉన్న ఈ రహదారి ఇలా ఉంటే ప్రజలు వాహనాలు ఎలా ఈ రోడ్డు పైన ప్రయాణం కొనసాగుతారని ఈ రోడ్డుపైన ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు విమర్శిస్తున్న సందర్భం అంతా ఇంతా కాదు ఈ రోడ్ ఇంతేనా..? అనే ప్రశ్నకు సమాధానం ఏ అధికారి చెప్తారు. కేశపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డి గుడెం, ఇప్పలపల్లి, వేముల్ నర్వ, కేశంపేట్ వరకు రోడ్డు గుంతలు గుంతలు గా కావడంతో వాహనదారులు ,కార్లు లారీలు ,కమాన్ కట్టలు విరిగిపోవడమే కాక సమయము వృధా అవుతుంది. మరియు మోటార్ సైకిల్ గుంతలో కింద పడి ఎంతోమంది కాళ్లు చేతులు విరిగిపోతున్నాయి. వర్షం వచ్చినప్పుడు గుంతలలో నీళ్లు నిలిచి రోడ్డు కనిపియ్యక కిందపడి వికలాంగులు అవుతున్నారు. 100 ఫీట్ల ఆర్ అండ్ బి రోడ్డు ఈ పరిస్థితి ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును డబుల్ రోడ్డు గా గతంలో ప్రతిపాదనలు ఉన్నావి. వాహనాలు ఈ రోడ్డుపై ప్రయాణించడం పెరగడంతో రోడ్డు విస్తరణ తక్కువ ఉండడంతో ఇబ్బందులు కలుగుచున్నవి. గత పది సంవత్సరాలు ఈ రోడ్డును ఎవరు పట్టించుకున్న నాథుడే లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా పతినిధులు దృష్టి పెట్టి రోడ్డును నాలుగు వరుసల రోడ్డు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## శిక్షణ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి...

**-జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి**

**-డిటిసిలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు నిర్వహించిన టార్మ్ -II పరీక్షను పరిశీలించిన ఎస్పీ**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 17):** శిక్షణ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి తెలిపారు.జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు టార్మ్ -II% వార్షిక పరీక్షల సందర్భంగా గురువారం ఆయన డిటిసిని సందర్శించి శిక్షణ అభ్యర్థుల పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శిక్షణ అభ్యర్థులలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ఎప్పటికి కప్పుడు పోలీస్ అభ్యర్థులకు పరీక్షలకు సంబందించిన విషయాలలో శిక్షణ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపల్ (అదనపు ఎస్పీ )పీవీ మురలీధర్ , జడ్చెర్ల ట్రైనింగ్ సెంటర్ డి.ఎస్.పి నర్సింహులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వెంటనే జరపాలి

**టిపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్**



**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) :** భారతదేశంలో ఎప్పటినుంచో చిరకాల వాంఛగా మిగిలిన ఎస్సీ ఉప కులాల వర్గీకరణ కేంద్ర ప్రభుత్వం వెంటనే జరపాలని టీపీసీసీ ఎస్సీ సేల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ నరేందర్ ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసీ... ఆయన దేశవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ జరుపకుండా ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు జరుపకూడదని అందుకు వెంటనే ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని అందుకు కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రభుత్వానికి లేఖ రాసి వెంటనే ఉపకులాల వర్గీకరణ జరిపించాలని, తద్వారా ఎందరికో లబ్ధి చేకూరుతుందని ఆయన ఈ సందర్భంగా రాహుల్ గాంధీని కలిసి వినతి పత్రం సమర్పించారు. దేశవ్యాప్తంగా ఎస్సి ఉపకులాల వర్గీకరణ లేనందున అర్హులైన ఎందరో ప్రభుత్వ ఫలాలను ప్రభుత్వ ఫలాలను అందుకోలేకపోతున్నారు. ఈ ప్రభుత్వ ఫలాలు కొందరికి మాత్రమే అందుతున్నాయని అందరికీ ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే ఎస్సీ రిజర్వేషన్లకు అర్థం ఉంటుందని ఈ సందర్భంగా జలపల్లి నరేందర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెనుకబడిన జాతుల అభివృద్ధి కోసం కష్టపడి పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలాలను కొందరు మాత్రమే అనుభవించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు వెనుకబడిన అన్ని జాతుల వారికి సమానమైన రిజర్వేషన్లు అందినప్పుడు మాత్రమే రాజ్యాంగానికి సార్ధకత ఉంటుందని జలపల్లి నరేందర్ ఈ సందర్భంగా అన్నారు. వెంటనే ఏసి ఉప కులాల వర్గీకరణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్...

**-మేడ్చెల్ జిల్లా నుండి 17,762 మంది అభ్యర్థులు,27 పరీక్షా కేంద్రాలు**

**-జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ**



మేడ్చల్ కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



సచివాలయం నుంచి సీఎస్ శాంతి కుమారి




తన కార్యాలయం నుంచి టీజీపీఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్17):**ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది. మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను టీజీపీఎస్సీ సిద్ధం చేసింది. ఈ నెల 14వ తేదీన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ విడుదల చేసింది.ఈ నేపథ్యంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తన కార్యాలయం నుంచి టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సెక్రటేరియట్ నుంచి డీజీపీ జితేందర్, టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నీకోలస్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి 17,762 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాల్లో గుర్తించబడిన 27 పరీక్షా కేంద్రాలలో నియమించబడిన ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్ మెంటల్ అధికారులు, డిస్ట్రిక్ట్ అధికారులు, రూట్ ఆఫీసర్లందరికి ఈ నెల 15న, సమావేశం ఏర్పాటు చేసి వారు నిర్వహించాల్సిన విధుల పట్ల సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టరు తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి అదనపు కలెక్టరు రాధికా గుప్తా, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ సిఐ పరుశురాంను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 17): ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ సిఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పరుశురాంను ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌లు, నాయకులు సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు అనురాధ, వెంకట్‌రెడ్డి, అంజిగౌడ్, నర్సింగ్‌రావు, కోఆప్షన్‌సభ్యులు శౌకత్, మాజీ ఎంపిటిసిలు నర్సింగ్‌రావు, గోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, విష్ణువర్థన్‌రెడ్డి, విజయ్‌గౌడ్, యాదగిరి, రాజాచారి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, గఫర్, సదానందం, షానవాజ్, నాగేష్, నవీన్, మహేశ్వరి నర్సింహ, జిల్లా సోషల్ మీడియా సభ్యులు ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి:కొయ్యడ చంద్రమోహన్




**ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 17):** ఈనెల 25, 26, 27 తేదిలలో జరుగు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోయ్యడ చంద్రమోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఘట్‌కేసర్ పట్టణంలో కోయ్యడ చంద్రమోహన్ వ్యాపార సముదాయాలకు వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వికలాంగులకు ఇస్తామన్న డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇతరాత్ర హామీలన్నీ నెరవేర్చాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, రఘు ఉన్నారు

# సీసీ రోడ్లను నాణ్యతతో నిర్మించాలి

★ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(అక్టోబర్ 17): గ్రామాలలో నిర్మించే సీసీ రోడ్లను నాణ్యతతో నిర్మించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు. గురువారము వికారాబాద్ మండలం మైలారం దేవరాం పల్లి గ్రామం లో ఐదు సి సి రోడ్ల పనులను పరిశీలించారు. పనులు పెండింగ్ ఉంటె పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనంతరమ గ్రామం లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, అంగన్వాడి సెంటర్ పనులను పరిశీలించారు. విద్యా బోధనా పై విద్యార్థులతో చర్చించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఏంపిడిఓ వినయ్ కుమార్, ఏంపిఓ దయానంద్, పిఆర్‌డిఇలు, ఇఇలు సంబంధిత అధికారులు ఉన్నారు.

# రోజూ పెరుగు ఆరోగ్యం మెరుగు

మన రోజువారీ ఆహారంలో అనాదిగా వాడుకలో ఉన్న పాల ఉత్పత్తి పెరుగు. ఇంట్లో తోడుపెట్టుకుని తయారు చేసుకున్న పెరుగుతో శరీరానికి ఒనగూరే ప్రయోజనాలు ఎన్నో. అంతేకాదు, చర్మం, వెంట్రుకల ఆరోగ్యానికి పెరుగు గొప్ప ఉపకారి. పెరుగు రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలు, దంతాలను పటిష్ఠం చేస్తుంది. శరీర బరువు సమతూకంలో ఉండటానికి రోజువారీ ఆహారంలో పెరుగును భాగం చేసుకుంటే మంచిది.

%పాల నుంచి వచ్చే ఉప ఉత్పత్తి పెరుగు. కాబట్టి, ఇందులో కాల్షియం, విటమిన్ బి-2, విటమిన్ బి-12, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఎన్నో అత్యవసరమైన పోషకాలు ఉంటాయి. పైగా పాలకంటే కూడా సులువుగా అరిగిపోతుంది.

సజీవ బ్యాక్టీరియా సమృద్ధంగా ఉండే పెరుగు గొప్ప ప్రొబయోటిక్ ఆహారం. ఇది మంచి బ్యాక్టీరియా కావడంతో పేగుల పనితీరు మెరుగుపడటానికి, మంటగా ఉన్న జీర్ణవ్యవస్థ చల్లబడటానికి, గడబిడగా ఉన్న కడుపును శాంతపరచడానికి ఎంతో ఉపకరిస్తుంది. పెరుగులో ఉండే సజీవ బ్యాక్టీరియా వ్యాధికారక క్రిములతో పోరాడుతుంది. అలా పొట్ట ఆరోగ్యానికి హామీగా ఉంటుంది.పెరుగు చర్మంపై మాయిశ్చరైజింగ్ ప్రభావాన్ని చూపిస్తుంది. పొడిబారిన చర్మానికి సహజసిద్ధంగా తేమనిస్తుంది. పొటాషియం, మెగ్నీషియం లాంటి పోషకాలు సహా పెరుగులో ఉండే ప్రత్యేకమైన ప్రొటీన్లు అధిక రక్తపోటును తగ్గించడంలో సాయపడతాయి. గుండె ఆరోగ్యానికి భరోసాను ఇస్తాయి.

శరీర బరువును తగ్గించుకునేందుకు పెరుగు రెండు విధాలుగా ఉపకరిస్తుంది. ఒకటి, రక్తంలో పేరుకుపోయిన కార్టిసోల్ స్థాయిని తగ్గిస్తుంది.మన శరీరంలో పొట్ట, గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోయేలా చేసే హార్మోన్ కార్టిసోల్. రెండోది, మనకు జంక్ ఫుడ్ అంటే ఉవ్విళ్లూరడాన్ని తగ్గిస్తుంది.అలా మన డైట్‌పై దృష్టి సారించేలా చేస్తుంది.

పెరుగులో కాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి దోహదపడతాయి.

పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది ఫంగస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. కాబట్టి, పెరుగును హెన్నాతో కలిపి మాడుకు పట్టిస్తే చుండ్రును అరికట్టవచ్చు. అంతేకాదు పెరుగు హెయిర్ కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది.విటమిన్లు, ఖనిజ లవణాలు పెరుగులో పుష్కలం. అలా ఇది మనకు తేలిగ్గా దొరికే మంచి శక్తి వనరు. పైగా యాంటి ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.రోజువారీ పనిభారం నుంచి త్వరగా తేరుకునేందుకు ఉపకరిస్తుంది.తాజా పండ్లు, లేదంటే అవిసె గింజలు, పొద్దుతిరుగుడు గింజలను కలిపిన ఒక కప్పు పెరుగు మనకు మరింత ఫైబర్, ఇతర పోషకాలను అందిస్తుంది.

## ఆటోపై కూలిన చెట్టు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 17): ప్యాసెంజర్ ఆటోపై చెట్టు కూలి చొదకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఘట్‌కేసర్‌లో చోటు చేసుకుంది. ఈ ఘటనలో ప్రయాణికురాలికి స్వల్పగాయాలు కాగా ఆటో పూర్తిగా ధ్వంసమైంది. మక్త అనంతరంకు చెందిన పెంటయ్య తన ఆటోలో ఓ ప్రయాణికురాలితో ఘట్‌కేసర్ నుండి భువనగిరి వైపు వెళ్తుండగా మాధవరెడ్డి బ్రిడ్జి దాటక రోడ్డు ప్రక్కన గల చెట్టు పూర్తిగా విరిగి ఆటోపై కూలడంతో పెంటయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గాయాలైన పెంటయ్యను, స్వల్ప గాయాలపాలైన ప్రయాణికురాలిని ఆస్పత్రికి తరలించారు.

## వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను పరిష్కరించాలి

★ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరిన వ్యవసాయ అధికారులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17)ః డిజిటల్ క్రాప్ బుకింగ్ పథకం నిర్వహించడానికి నూతనంగా గ్రామ వ్యవసాయ అసిస్టెంట్‌ని ప్రతి 1000 ఎకరాలకు ఒకరిని నియమించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు కోరారు. గురువారం అంబేద్కర్ జరిగిన సమావేశానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి వారి సమస్యలను తెలిపారు. ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులను డిజిటల్ క్రాప్ సర్వీస్ చేయనందుకు వారిని తొలగించడం కోసం ఇచ్చిన ఆదేశాలను వెనకకు తీసుకోవాలని కోరారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో ఏ విధంగా అయితే డిజిటల్ క్రాఫ్ట్ సర్వే జరుగుతుందో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ అధ్యక్షులు ఐసాక్ హెరాల్డ్, కో కన్వీనర్ కావ్య, కో కన్వీనర్ సౌమ్య, కో కన్వీనర్ రాజ్ కుమార్, పబ్లిసిటీ సెక్రెటరీ సందీప్ కుమార్, అన్ని మండలాల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.

## వి ఫుడ్ జంక్షన్‌ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలో వీ ఫుడ్ జంక్షన్‌ను తెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు





## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా శేరి రాజేశ్‌రెడ్డి ప్రమాణస్వీకారం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 17): గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, శాసన మండలి చీఫ్ వీప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శేరి రాజేశ్‌రెడ్డి ఇటీవలే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని డివిజన్, మండలాలు, గ్రామాల్లోని గ్రంథాలయాలను బలోపేతం చేసి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డికి వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సిములు నాయుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, మల్లేశ్, బాల్‌రాజ్‌గౌడ్, అంజిల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# మెగ్నీషియం.. మెగా ప్రయోజనం!




**మెగ్నీషియం.. మెగా ప్రయోజనం! మారుతున్న జీవనశైలి.. మనిషిని మంచాన పడేస్తున్నది. అవసరమైన పోషకాలు లేక.. శరీరం రోగాల పుట్టగా మారుతున్నది. చీటికీమాటికీ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నది. ముఖ్యంగా, 'మెగ్నీషియం' లోపంతో నవతరం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నది. రోజువారీ జీవితంలో కీలకపాత్ర పోషించే మెగ్నీషియం..**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ లెక్కల ప్రకారం.. ప్రతిరోజూ పురుషులకు 400 మి.గ్రా., మహిళలకు 300 మి.గ్రా. మెగ్నీషియం అవసరమవుతుంది. రోజువారీగా తీసుకునే ఆహారం ద్వారా ఇది శరీరానికి అందుతుంది. అయితే, శరీరానికి తగినంత మెగ్నీషియం అందకపోతే.. మనిషిలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తించి, వైద్యుణ్ని సంప్రదిస్తే మంచిది.

శరీరంలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటేనే.. హృదయ స్పందనలు సక్రమంగా సాగుతాయి. లేకుంటే.. హార్ట్‌రేట్ రూటు మారుతుంది. గుండె దడగా అనిపిస్తుంది. ఊపిరి పీల్చుకోవడంలోనూ ఇబ్బంది కలుగుతుంది. వికారంగా అనిపించినా, ఆకలి లేకపోయినా.. మీ శరీరంలో మెగ్నీషియం లోపం ఉన్నట్టే! జీర్ణాశయం సజావుగా పనిచేయడంలోనూ మెగ్నీషియం పాత్ర ఉంటుంది. శరీరంలో మెగ్నీషియం తగ్గితే.. జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో తగినంత మెగ్నీషియం లేకుంటే.. కంటి సమస్యలూ చుట్టుముడతాయి. కళ్ల మంట, కళ్ల నుంచి నీరుకారడం లాంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల ఆరోగ్యం, పనితీరులో మెగ్నీషియం కీలకంగా వ్యవహరిస్తుంది. ఇది శరీరంలో తగినంతగా లేకపోతే తీవ్రమైన కండరాల నొప్పి, తిమ్మిరి వేధిస్తాయి. మెగ్నీషియం లోపం.. మనిషికి నిద్రను దూరం చేస్తుంది. నిద్రలేమితోపాటు తలనొప్పి, చికాకు ఇబ్బంది పెడుతాయి. ఎముకలు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వాటి పనితీరు బాగుండాలన్నా.. కావాల్సినంత మెగ్నీషియం ఉండాల్సిందే! కాల్షియం కూడా చాలా అవసరం. ఈ ఖనిజాలలో అసమతుల్యత కండరాల తిమ్మిరి, కండరాల నొప్పికి కారణమవుతుంది.

కాల్షియం, మెగ్నీషియం రెండిటినీ సమతుల్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. మెగ్నీషియం లోపం ఉన్నవారు రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. గుమ్మడి గింజలు, పాలకూర, బచ్చలికూర, అరటిపండ్లు, నల్ల జీలకర్ర, పల్లీలు, బ్రౌన్ రైస్, సాల్మన్ చేపల్లో మెగ్నీషియం ఎక్కువగా దొరుకుతుంది. జీడిపప్పు, బాదంపప్పు, అవకాడో, నట్స్, బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పప్పు దినుసులు, పచ్చి బఠానీలు, శనగలు, పాలు, పెరుగు, సోయా ఉత్పత్తుల్లోనూ మెగ్నీషియం లభ్యమవుతుంది. బెర్రీలు, అంజీర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకలలోనూ మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇక శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావాలంటే.. ఒక కప్పు కాఫీ తాగడమో.. ఒక డార్క్ చాక్లెట్ తినడమో చేయాలి.